దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

శుక్రవారం, 12 - 12 -2025

# తాడిపర్తి సర్పంచ్‌గా లోకా రెడ్డి భారీ ఘనవిజయం

**తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 11**



ఎమ్మెల్యే అనుచరుడు లోకా రెడ్డి గెలుపుపై గ్రామంలో సంబరాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్గం అభ్యర్థి గెలుపు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గురువారం జరిగిన స్థానిక సమరం పోరులో వనపర్తి నియోజకవర్గం లో ఎంత ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్న అత్యంత కీలకమైన గ్రామం గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామ సర్పంచ్ గా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరి లోకా రెడ్డి తన సమీప కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రస్తుత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి అనుచరుడు గోపాల్ పేట ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుంద్రాతి గణేష్ గౌడ్ పై 500 ఓట్లకు పైచిలుకు అత్యంత భారీ మెజార్టీతో గెలుపొంది విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీల కంటే తాడిపర్తి గ్రామపంచాయతీపై అందరు చూపు ఉంది. వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు కుమ్ములాటలతో ఆధిపత్యం పోరు వర్గ పోరుతో గత అసెంబ్లీ ఎన్నికల నుంచి చిన్నారెడ్డి వర్సెస్ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మధ్య రాజకీయం రగులుతున్నప్పటికీ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో చిన్నారెడ్డి వర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థులను అత్యంత కీలకమైన వ్యక్తిగా గుంద్రాతి గణేష్ గౌడ్ అనే నాయకుడు సర్పంచి ఎన్నికల బరిలో పోటీ చేసి ఓటమికి గురయ్యారు. మొత్తం మీద తాడిపర్తి గ్రామ సర్పంచ్ గా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకు పెద్ద మనిషిగా గ్రామంలో పేరు గల వ్యక్తిగా నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుని ప్రజలు ఈ ఎన్నికలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పేరి లోకా రెడ్డి మాట్లాడుతూ తనను నమ్ముకొని ఎమ్మెల్యే ఈ ఎన్నికల్లో బలపరిచి పోటీ చేయించడం ప్రజలు ఎమ్మెల్యే తో పాటు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించడం పట్ల ఎప్పుడు కూడా శ్వాస ఉన్నంతకాలం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో నడిపిస్తూ గ్రామంలో ముఖ్యంగా త్రాగునీటి సమస్య విద్యుత్తు లైట్లు సీసీ కెమెరాలు, డ్రైనేజీలు, వంటి మౌలిక వసతులతో పాటు ఇతర అనేక అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ ప్రజలకు ముఖ్యం గా నిరుద్యోగ యువతీ యువకులకు గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ స్వయం ఉపాధి పనులు చేపట్టే విధంగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎవరు ఊహించని విధంగా చెప్పకుండా చేసి చూపిస్తానని లోకా రెడ్డి వెల్లడించారు. తన గెలుపు తాడిపత్రి గ్రామ ప్రజలకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రికి అంకితం చేస్తున్నానని తన గెలుపు కోసం నిరంతరం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతు న్నట్లు ఆయన చెప్పారు.

# బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలకు అభివృద్ధి : మద్దెల సుధీర్

## మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మితో కలిసి విస్తృత ప్రచారం



**తొలిసమయం, కొత్తగూడెం, డిసెంబర్ 11:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలే పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తాయని యువజన నాయకుడు మద్దెల సుధీర్ అన్నారు. గురువారం చుంచుపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తు  మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లోని అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని పట్టి ప్రజలు గెలిపిస్తారని అన్నారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. తండాలను గ్రామపంచాయతీలు చేయడంతో పాటు మిషన్ భగీరథ తో మంచినీటి సౌకర్యం, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అదర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంతో పాటు వైకుంఠ ధామాలు, క్రీడా ప్రాంగణాలతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వర్తింపజేసి గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి గ్రామాల్లో అభివృద్ధి చేపట్టకుండా, ఎన్నికల నిర్వహించకుండా గ్రామ అభివృద్ధి కుంటుపడేలా చేసిందని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తాయన్న ఆయన కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయంటూ కొందరు నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు.

# మంత్రి కొండా సురేఖపై నాన్ -బెయిలబుల్ వారెంట్ జారీకి నాంపల్లి కోర్టు ఆదేశాలు

## కేటీఆర్ దాఖలు చేసిన పరువునష్టం దావాపై విచారణలో కీలక పరిణామం

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ డిసెంబర్ 11**
డిసెంబర్ తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని కుదిపేసేలా నాంపల్లి కోర్టులో బుధవారం సంచలనాత్మక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖపై నాన్–బెయిలబుల్ వారెంట్ (%చీదీఔ%) జారీ చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు వెలువరించింది. ఇది కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసు విచారణలో భాగంగా వెలువడిన తీర్పు.

**అసభ్యకర వ్యాఖ్యలపై కేటీఆర్ దాఖలు చేసిన పరువునష్టం దావా**

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి కేటీఆర్ తనపై మంత్రి కొండా సురేఖ చేసిన అసభ్యకర, వ్యక్తిత్వాన్ని దూషించే వ్యాఖ్యలు నేపథ్యంలో పరువు నష్టం దావా పిటిషన్‌ను నాంపల్లి కోర్టులో దాఖలు చేశారు.కేసు విచారణలో వ్యాఖ్యలు వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే స్వరూపంలో ఉన్నాయని కోర్టు భావించినట్లు సమాచారం.

**కోర్టు అసహనం – హాజరు కాకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు**

ఈ కేసులో పలుమార్లు నోటీసులు పంపినా, మంత్రి కొండా సురేఖ కోర్టుకు హాజరుకాకపోవడంపై న్యాయమూర్తి తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడం అత్యంత తీవ్రమైన వ్యవహారమని కోర్టు వ్యాఖ్యానించింది.
ఫిబ్రవరి 5, 2026లోపు హాజరు – లేకపోతే వారెంట్ అమలు
కోర్టు స్పష్టంగా ఆదేశించింది:
ఫిబ్రవరి 5, 2026లోపు మంత్రి కొండా సురేఖ ప్రత్యక్షంగా కోర్ట్ ముందు హాజరుకావాలి.
హాజరు కాకపోతే, నాన్–బెయిలబుల్ వారెంట్ జారీ చేసి, పోలీసులు ఆమెను కోర్టుకు తీసుకురావాలి.
ఈ ఆదేశాలతో కేసు మరింత ఆసక్తికర దశలోకి ప్రవేశించింది.

**రాజకీయ వర్గాల్లో హల్‌చల్ – కేసు ప్రభావం ఎలా?**

ఈ తీర్పుతో రాష్ట్ర రాజకీయాల్లో చర్చ మరింత వేడెక్కింది. ఇద్దరు ప్రముఖ నాయకుల మధ్య సాగుతున్న ఈ వివాదం




ఎన్నికల సందర్భంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# తెలంగాణ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత ఫలితాలు: కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ 11:**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అధికార బీఆర్ఎస్ పార్టీతో పాటు బీజేపీ కూడా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు కూడా గణనీయమైన స్థానాలను దక్కించుకున్నారు.


**విడతలవారీగా ఫలితాలు:**

**ఈరోజు వెలువడిన ఫలితాలు (పోటీ జరిగిన స్థానాల్లో):**

కాంగ్రెస్: 816
బీఆర్ఎస్: 464
బీజేపీ: 89
ఇతరులు: 205

ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాలు:
కాంగ్రెస్: 303
బీఆర్ఎస్: 47
బీజేపీ: 6
ఇతరులు: 39

మొత్తం స్థానాలు (పోటీ జరిగినవి ం ఏకగ్రీవం):
కాంగ్రెస్: 1119
బీఆర్ఎస్: 511
బీజేపీ: 95
ఇతరులు: 244




విశ్లేషణ:
ఈ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి స్థానిక స్థాయిలో మంచి పట్టు ఉందని స్పష్టం చేస్తున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాల్లో కూడా కాంగ్రెస్ అత్యధికంగా ఉండటం ఆ పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉందని సూచిస్తుంది. బీఆర్ఎస్ పార్టీకి ఈ ఫలితాలు కొంత నిరాశను కలిగించే అవకాశం ఉంది. బీజేపీ కూడా గ్రామ స్థాయిలో తన ఉనికిని మరింత పెంచుకోవాల్సినఅవసరాన్నిఈఫలితాలుతెలియజేస్తు న్నాయి. ఇతరులు, స్వతంత్ర అభ్యర్థులు గణనీయమైన సంఖ్యలో గెలవడం స్థానిక ఎన్నికలలో ప్రజలు పార్టీలకు అతీ తంగా అభ్యర్థుల వ్యక్తిగత సామర్థ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తోంది. మిగిలిన విడతల ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# ప్రజాభిమానంతో దూసుకుపోతున్న వజ్జా ఈశ్వరి





## సర్పంచ్ సీటు కైవసం కోసం విస్తృత ప్రచారం

**తొలిసమయం, కొత్తగూడెం, డిసెంబర్ 11 :**
లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వజ్జా ఈశ్వరి ప్రచారంలో తనదైన శైలిలో ప్రజాభిమానంతో ముందుకు దూసుకు వెళుతున్నారు. ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని మద్దతు దారులతో కలిసి ముమ్మరంగా కోరుతు, గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్నారు. ఎవరు ఎన్ని హామీలు ఇచ్చిన ఎవరు ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజల గుండెల్లో ఆమె భర్త ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన బాటలో నడుస్తానని మాట ఇచ్చారు. ప్రజలు తనని గెలిపిస్తే చాతకొండ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని, సరికొత్త మార్పులను తీసుకుని వచ్చి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని



అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రజలు ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమె వెంట పంచాయతీ బరిలో ఉన్న వార్డు సభ్యులు, మంద కమలయ్య (గాబ్రీయేలు), షేక్ షబానా, ఈసాల లత, వజ్జా రాజేశ్వరి, కోరం జ్యోతి, ఏర్పుల సరితా దాస్, గుమ్మడి అనురాధ, వేముల శ్రీనివాస్, కోరం నర్సింహారావు, రామగిరి సాయిబాబు, బిఆర్ఎస్ నాయకులు శేషాద్రి వినోద్, గ్రామ పెద్దలు మంకెన ప్రసాద్, స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.